మీ ఆత్మీయులలో... స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 17-04-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 179 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## సీనియర్ సిటిజన్స్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- సీనియర్ సిటిజన్స్ సమస్యలపై అందరూ స్పందించాలి - వారి సంరక్షణకు భాద్యత తీసుకోవాలి
- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లా




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ న్యాయసేవాధికార సంస్థ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ విశాఖపట్నం, సంయుక్త ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ చట్టంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని శనివారం ఉదయం డా.వై.వి.ఎస్. మూర్తి ఆడిటోరియం లో నిర్వహించారు. పోలీసు, సంక్షేమ శాఖ, వైద్య శాఖ, మరియు ఇతర ప్రభుత్వ శాఖలు మరియు వృద్ధాశ్రమాల నిర్వాహకులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతి నిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లా పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ సమస్యలపై అందరూ స్పందించాలని, వారి సంరక్షణకు భాద్యత తీసుకోవాలని ఆయన తరువాయి 2లో..

## మొదటి రోజు 4,784మందికి ఉద్యోగాలు




వార్త 7లో...

## స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించిన చైర్ పర్సన్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం శనివారం స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి పాత సమావేశ మందిరంలో జరిగింది. స్టాండింగ్ కమిటీ అజెండాలో మొత్తం 29 అంశాలు పొందుపరిచారని, వీటిలో పూర్తి వివరాలతో తదుపరి మీటింగుకి తీసుకురావలనని 5 అంశాలు వాయుదాకాగా, మిగిలిన 24 అంశాలు ఆమోదం తెలుపబడ్డాయని జివిఎంసి కార్యదర్శి ఫణిరాం తెలిపారు.

ఈ సమావేశంలో స్థాయి సంఘ సభ్యులు, అదనపు కమిషనర్ ఎ.వి. రమణి, ఎగ్జామినర్ తరువాయి 2లో..



హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ని విశాఖపట్నం పేమా వెల్ నెస్ రిసార్ట్స్ లో రాష్ట్ర పరిశ్రమలు, మౌళిక, ఐటి శాఖా మాత్యులు గుడివాడ అమర్‌నాథ్ మర్యాద పూర్వకంగా కలుసి శాలువ తో సత్కరించి మెమొంటో అందజేశారు.





# కణితి రిజర్వాయర్ ను సందర్శించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ జోన్-6, గాజువాక కణితి రిజర్వాయరు, సిద్ధార్థనగర్, సుందరయ్య కాలనీ తదితర ప్రాంతాల పంపు హౌస్ లను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగ రిజర్వాయర్ కు ఏ ప్రాంతాల నుండి నీరు వస్తుంది, ఆ నీటిని ఏయే ప్రాంతాలకు పంపింగ్ చేస్తున్నదీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు త్రాగునీరు అందించే నీటి యొక్క నాణ్యత, అందులో కలిపే క్లోరిన్, ఆమ్లా శాతాన్ని స్వయంగా పరిశీలించి క్లోరిన్ కలిపే విధానంలో సమపాలు పాటించాలని తెలుపుతూ అధికారులకు కొన్ని సూచనలు చేశారు. వేసవిలో త్రాగునీటికి ఎటువంటి ఆటంకం కలగకుండా పర్యవేక్షించాలని, పంపించే విధానంలో తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మోటార్ల మరామత్తులు, విద్యుత్ సమస్య మొదలైనవి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రధానంగా ఏదో ఒక చోట పైపులు లీకేజీలు ఉంటున్నాయని వాటిని ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

పంపింగ్ హౌస్ వద్ద నిరుపయోగంగా అస్తవ్యస్తంగా పడివున్న పంపి సామగ్రిని స్టోర్ రూమ్ కి తరలించాలని, రిజర్వాయర్ వద్ద పంపింగ్ హౌస్ లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది హాజరు పట్టి, త్రాగు నీరు ఇన్ఫ్లో, అవుట్ ఫ్లో, క్లోరిన్ నమోదుచేసే తదితర రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బంది యొక్క జాబ్ చార్ట్ ను, సమయపాలన కార్యాలయంలో ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. ఎమినిటి కార్యదర్శులు స్వచ్ఛ సర్వేక్షణ్-2022 లో భాగంగా ఫీడ్ బ్యాక్ చేయు విధానాన్ని ఆరా తీస్తూ, ప్రజలకు అవగాహన కల్పించి ఫీడ్ బ్యాక్ వేగాన్ని పెంచాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ శ్రీధర్, కార్యనిర్వాహక ఇంజనీర్లు వెంకటరావు, ఏడుకొండలు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు లక్ష్మోజీ, ఏ.సి.పి. ఐ.వి.రమణ మూర్తి, ఏఎంఒహెచ్ డాక్టర్ కిరణ్ కుమార్, సహాయక ఇంజనీరు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

## సీనియర్ సిటిజన్స్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

అన్నారు. చట్టంపై అందరికి అవగాహన కల్పించాలని, అప్పుడే చట్టం చేసిన ముఖ్య ఉద్దేశం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ అవధానం హరిహరనాధశర్మ అనకాపల్లి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్.పి, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్.పి, విశాఖపట్నం పోలీసు కమిషనర్ శ్రీకాంత్, విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాధన్, బార్ అసోషియేషన్ అధ్యక్షులు వి.రవీంద్రప్రసాద్, బార్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కృష్ణమోహన్, బైపా అరుణ్ కుమార్ జిల్లా న్యాయ సేవాధిర సంస్థ కార్యదర్శి కె.కె.బి.బుల్లికృష్ణ పాల్గొన్నారు.

## స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించిన చైర్ పర్సన్

ఆఫ్ అక్కౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, డి.సి.(రెవెన్యూ) పి. నల్లనయ్య, కార్యనిర్వాహక ఇంజినీర్లు ఎ. శ్రీనివాసరావు, ఎం. శ్రీనివాస్, మత్స్య రాజు, జోనల్ కమిషనర్లు శివ ప్రసాద్, బివి రమణ, శ్రీధర్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# దిగుమతి చేసుకునే బొగ్గపై సెస్ ను రద్దు చెయ్యాలి

## - బండ్ల గణేష్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకునే బొగ్గు, కోక్ (నాణ్యమైన బొగ్గు)పై టన్నుకు రూ.400 చొప్పున వసూలు చేస్తున్న సెస్ ను, పరిస్థితి మెరుగుపడే దాకా కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి డిమాండ్ చేశారు. పలు అంశాలపై ట్విట్టర్ వేదికగా ఆయన శనివారం స్పందించారు. సెస్ ను రద్దు చెయ్యడం వల్ల ధర్మల్ కేంద్రాలు, ఉక్కు, ఇతర బొగ్గు ఆధారిత పరిశ్రమల్లో ఉత్పత్తి వ్యయం కాస్త అదుపులోకి వస్తుందన కేంద్రానికి సూచించారు. ట్విట్టర్ వేదికగా సిని నటుడు,నిర్మాత బండ్ల గణేష్ తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. బ్రోకర్లు, తార్పుడుగాళ్లు, మోసగాళ్లు, జేబులు కొట్టేవాళ్ళు ఉన్నత పదవుల్లో ఉన్న వాళ్ళని విమర్శిస్తే పెద్దోళ్లు అయిపోతామని భ్రమపడుతుంటారని అది వారి భ్రమగానే మిగిలిపోతుందని అన్నారు. బండ్ల గణేష్ ఎన్నిసార్లు తన్నులు తిన్నది, ఎవరెవరి కాళ్లపట్టుకున్నదీ అతని జాతకం లైట్ బోయ్ నుంచి అందరికీ తెలుసు నని అన్నారు.

# ఏప్రిల్ నెల ఆఖరి వరకు ఆస్తి పన్ను పై 5 శాతం రాయితీ పొందండి




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ఆస్తి పన్ను చెల్లింపుదారులకు 2022-23 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన ఆస్తిపన్ను ఏప్రిల్, 30వ తేదీ లోపల చెల్లించిన వారికి 5 శాతం రాయితీ ఇవ్వబడునని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సెలవు రోజులైన తేది.17-04-2022, 24-04-2022(ఆదివారం)లలో సౌకర్యం కేంద్రాలు పనిచేస్తాయని, కావున ప్రజలు ఆస్తి పన్ను చెల్లించేందుకు జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 5 కౌంటర్లే కాక, జోన్-1(భీమిలి) జివిఎంసి కార్యాలయంలోను, ఆదర్శనగర్ వార్డు సచివాలయంలోను, జోన్-2(మధురవాడ) జివిఎంసి కార్యాలయంలోను, సంజీవయ్య గాంధీ కాలనీ వార్డు సచివాలయంలోను, జోన్-3(ఆశీల్ మెట్ట) జివిఎంసి కార్యాలయంలోను, ఎంవిపి కాలనీ వార్డు సచివాలయంలోను, జోన్-4(సూర్యబాగ్) జివిఎంసి కార్యాలయంలోను, ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం లోని వార్డు సచివాలయంలోను, జోన్-5(జ్ఞానాపురం) జివిఎంసి కార్యాలయంలోను, మల్కాపురంలో మరిడిమాంబ కళ్యాణ మండపము వార్డు సచివాలయంలోను, మాధవధార వార్డు సచివాలయంలోను, జోన్-6(గాజువాక) జివిఎంసి కార్యాలయంలో, వడ్లపూడి, దల్లివానిపాలెం వార్డు సచివాలయంలోను, జోన్-7(అనకాపల్లి) జివిఎంసి కార్యాలయంలోను, గవరపాలెం వార్డు సచివాలయంలోను, జోన్-8(వేపగుంట) జివిఎంసి కార్యాలయంలోను, గోపాలపట్నం మెయిన్ రోడ్ వార్డు సచివాలయంలోను ఉదయం 9 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రతిరోజు సౌకర్యం కేంద్రాలు పనిచేస్తాయని తెలిపారు. కావున ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నగర అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.


## పాపాలు చేయడంలో శిశుపాలుడిని మించిపోయిన జగన్: నారా లోకేష్

తిరుపతి: తిరుపతి ప్రసూతి ఆస్పత్రిలో వారంలో 14 మంది శిశువులు చనిపోతే వైసీపీ సర్కారు నిద్ర నటిస్తోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. శనివారం లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. రుయాలో పసిప్రాణాలు గాల్లో కలుస్తున్నా... గాలి మాటల సీఎం ఏం జరుగుతోందని ఆరా తీయలేదన్నారు. పాపాలు చేయడంలో శిశుపాలుడిని మించిపోయిన జగన్ నిర్లక్ష్య పాలన ఫలితమే ఈ శిశు మరణాలు అని చెప్పారు. ఆ తల్లిదండ్రుల గుండె కోతకి సమాధానం ఉందా జగన్ రెడ్డి గారూ శిశు మరణాలు ప్రభుత్వ హత్యలే. మరణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# శ్రీవారిని దర్శించుకున్న ఎంపీ విజయసాయిరెడ్డి





తిరుపతి (విజయభాను న్యూస్) : తిరుమల శ్రీవారి దర్శన భాగ్యం పూర్వజన్మ సుకృతం. ఆలయంలో స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. చాలా ఆనందంగా ఉందని వైసిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, అనుబంధ విభాగాల ఇంచార్జ్, రాజ్యసభ సభ్యులు వేణుంబాక విజయసాయిరెడ్డిగారు తెలిపారు.

## దుకాణాలపై విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు



మధురవాడ, విజిలెన్స్ ఎస్పీ స్వరూపరాణి ఆదేశాలు మేరకు శనివారం విజిలెన్స్ మరియు తునికల కొలతల అధికారులు సంయుక్తం గా మరికవలస, బక్కన్నపాలెం మరియు కొమ్మాది గ్రామం పరిసర ప్రాంతాల్లో గల పలు దుకాణాల్లో వంటనూనెలను అధిక ధరల అమ్ముతున్నారనే సమాచారం తో 15 దుకాణాలపై దాడులు చేయగా అందులో 5 దుకాణాల యజమనుల పై లీగల్ మెట్రాలజీ 18(2) ప్రకారం కేసులును నమోదు చేశారు. ఈ యజమానులు ఎం ఆర్ పి కన్న అధిక ధరలకు వంట నూనెలు అమ్మతున్నట్లు గా అధికారులు గుర్తించారు. విజిలెన్స్ నుంచి సీఐ జి.కోటేశ్వర రావు, మరియు తూనికలు కొలతలు అధికారులు రామారావు ఇన్స్పెక్టర్ మరియు వారి బృందం పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణమునకు శంకుస్థాపన



గాజువాక : (విజయభాను న్యూస్ ): జీవీఎంసీ 79వ వార్డు పరిధి పాత అగనంపూడి వేపచెట్టు జంక్షన్ మధ్య రహదారి నిర్మాణంనకు గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి చేతుల మీదగా శంకుస్థాపన చేయడం జరిగినది. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ సుమారు రూ 19.50లక్షల ప్రభుత్వ నిధులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ,త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీధర్ 79 వ వార్డు వై ఎస్ ఆర్ సి పి ఇంచార్జ్ అప్పికొండ మహాలక్ష్మినాయుడు,స్థానిక నాయకులు జెర్రిపోతుల సోమి నాయుడు ,మామిడి శ్రీను పూర్ణ ,మామిడి సోమినాయుడు ,స్థానిక సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్పన్న పుష్కరిణిలో భక్తుడు మృతి





సింహాచలం (విజయభాను న్యూస్) : శీకాకుళం జిల్లా రణస్థలం మండలం పాతర్ల పల్లి గ్రామానికి చెందిన గొర్లె మోహన్ రావు(19) అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కలిసి సింహాచలం దేవస్థానానికి ఈరోజు ఉదయం వచ్చి పుష్కరిణిలో స్నానం చేస్తుండగా ప్రమాదవ శాత్తునీటిలో మునిగి మరణించాడు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు భక్తులు మాట్లాడుతూ దేవస్థానం అధికారులు నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదం చోటుచేసుకుందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో 2 నెలల కిందట ఓ భక్తుడు పుష్కరిణిలో స్థానాలు చేయుటకు పుడికలు తీయాలని విజ్ఞప్తి చేసిన అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహించారు. బురద నీటిలో భక్తులు స్నానాలు చేస్తుంటే కనీస భద్రతా ప్రమాణాలు తీసుకోలేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని భక్తులు మండిపడ్డారు స్థలానికి చేరుకున్న గోపాలపట్నం పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కేజీహెచ్ కు తరలించారు.

## ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులను ప్రదానం చేసిన ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి




అల్లూరిజిల్లా. (విజయభాను) : పాడేరు కాఫీ హౌజ్ ప్రాంగణంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గౌరవ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన వాలంటీర్ వ్యవస్థ ప్రజలకు సేవలు అందించడంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఒక గొప్ప వారధిగా నిలిచింది అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వాలంటీర్ల సేవలు కొనియాడదగినవి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సొనారి రత్న కుమారి, ఎమ్.పి.టి.సిలు, సర్పంచులు, సీనియర్ కార్య కర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# శ్రీ రామరక్షా స్తోత్ర పుస్తకాల ఉచిత పంపిణీ



భీమునిపట్నం, (విజయభాను న్యూస్): శ్రీ రామ రక్ష స్తోత్ర పుస్తకాలను స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులు శనివారం 62 వ వార్డులో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ పుస్తకాలను కోరమాండల్ కార్మిక నాయకులు సేనాపతి మహేష్ బిజెపి మహిళా మోర్చా నాయకురాలు వసుంధర పంపిణీ చేసి మాట్లాడుతూ-పారిశ్రామిక ప్రాంతంలో ఒక లక్ష శ్రీ రామరక్షా స్తోత్ర పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని, ఇందులో భాగంగా ఈరోజు జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి కి అంద జేసామని, ఆమె వంటి అధ్యాపకులు వీటిని చదివి యువతరానికి వివరించాలని కోరారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి వీరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు , అధ్యాపకులు పాల్గొన్నారు.

# జిల్లాలో పెద్ద ఎత్తున హెల్త్ మేళా

## జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఆజాది కా అమృత్ మహోత్సవ్" ను మిషన్ డైరక్టర్,నేషనల్ హెల్త్ మిషన్ వారి ఆదేశాల మేరకు జిల్లాలో డివిజన్ల వారీగా పెద్ద ఎత్తున "హెల్త్ మేళా" లను నిర్వహించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్ తెలిపారు. శనివారం సాయంత్రం ఈ విషయం పై జిల్లా వైద్యాధికారి మరియు సంబందిత శాఖల అధికారులతో కలెక్టరేట్ సమావేశమందిరంలో మీటింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేది 18-04-22 న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విశాఖపట్నం జిల్లాలో గల భీమునిపట్నం డివిజన్ ఫుట్ బాల్ గ్రౌండ్ తగరపువలస. అనకాపల్లి జిల్లాలోని అనకాపల్లి నందుగల NTR ఇండోర్ స్టేడియంలో మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల తలారిసింగి గ్రామము లో గల CAH పాటశాలలో గల అంబేద్కర్ ఇండోర్ స్టేడియం నందు నిర్వహించుటకు మరియు తేది 20-04-22 న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విశాఖపట్నం నందుగల స్వర్ణ భారతి స్టేడియంలో, అనకాపల్లి జిల్లాలో నర్సీపట్నం లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఈ "హెల్త్ మేళా"లను నిర్వహించుటకు తగు ఏర్పాట్లు చేయడమైనదన్నారు. సదరు హెల్త్ మేళా లకు సదరు జిల్లాలకు సంభందించిన పార్లమెంట్ సభ్యులను, మంత్రి వర్యులను, శాసనమండలి సభ్యులను,శాసన సభ్యులను, మేయర్ ని, జిల్లా పరిషత్ ఛైర్మన్ ని, మండల ప్రజా పరిషత్ అద్యక్షులను,స్థానిక పంచాయతి అద్యక్షులను స్థానిక నాయకులను ఆహ్వానించడమైనది.

ఈ "హెల్త్ మేళా" నందు స్థానిక వాలంటరీ ఆర్గనైజేషన్ వారినే కాకుండా స్రీ ,శిశు సంక్షైమ శాఖ, SERP (గ్రామీణ దారిద్య నిర్మూలన శాఖ),రెవెన్యూశాఖ, పోలీస్ తదితరశాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించుటకు నిర్ణయించడమైనది.

మేళాలో NCD (నాన్ కమ్యునికబుల్ డిసీస్) అనగా కేన్సర్,మధుమేహం (షుగర్ వ్యాధి)రక్తపోటు మరియు గుండెకు సంభందించిన వ్యాధులను గుర్తించుటకు పరిక్షలు నిర్వహించెదరు.

అంతేకాక లెప్రసీ,క్షయ,కంటికి సంభందించిన సమస్యలు, దంత పరీక్షలు,చెవి,ముక్కు, గొంతు కు సంభందించిన పరీక్షలు ,వ్యాధి నిరోధక టీకాలు, కుటుంబనియంత్రణకు సంభందించి, తల్లి బిడ్డ ఆరోగ్యం గూర్చి అవగాహన,పౌష్టికాహారం గూర్చి సలహాలు,సూచనలే కాకుండా చికిత్సలు కూడా చేయబడును.అంతే కాకుండా మేళాలో రక్త దాన శిబిరాలు,అవయవదాన శిబిరాలు ఏర్పాటు చేయ బడతాయి.

అర్హులైన వారికి అక్కడే ఆరోగ్య శ్రీ హెల్త్ కార్డ్ లు కుడా మంజూరు చేయబడతాయి.

ABHA (ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఎకౌంట్) కి సంభందించి అర్హులందరికీ గుర్తింపు నంబర్లు (ID s) జారీచేయబడతాయి.

"హెల్త్ మేళా" కు హాజరైన వారి సౌకర్యార్థం తగు ఏర్పాట్లు చేయడమైనది.కావున ప్రజలు యావన్మంది ఈ హెల్త్ మేళాలకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారిణి విజయలక్ష్మి, వైద్యాధికారులు, శ్రీ శిశు సంక్షేమ శాఖ, ఆయుష్, వెలుగు, విద్యాశాఖ, మున్సిపల్ తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాకు ముమ్మర ఏర్పాట్లు

**-190 తరగతి గదులు సిద్ధం -400 వలంటీర్లు సహకారం**

**-జాబ్‌మేళాలో పాల్గొంటున్న 172కుపైగా సంస్థలు**

**అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించిన వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి**



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : వేదికగా 23,24 తేదీలలో వైఎస్ఆర్‌సీపీ నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో జాబ్‌మేళా ఏర్పాట్లపై వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అధికారులతో సమీక్షించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో 140, ఎకనామిక్స్‌లో 25,సోషల్ సైన్సెస్‌లో 25 తరగతి గదులను జాబ్‌మేళాకోసం గుర్తించి, సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే మెత్తం 190 తరగతి గదులను సిద్ధం చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు 172 సంస్థలు జాబ్‌మేళాలో పాల్గొంటున్నట్లు సమాచారం పంపాయని, రానున్న రోజుల్లో వీటి సంఖ్య మరింత పెరుగుతుందన్నారు.

ఉద్యోగ నియామకం జరపడానికి వచ్చే ప్రతీ సంస్థకు ముగ్గురు వలంటీర్లు కేటాయిస్తామని,భవనానికి ముగ్గురు అధ్యాపకులను కేటాయిస్తామని వీరు సమన్వయం చేస్తారన్నారు. దీనికోసం ప్రత్యేకంగా 400 వలంటీర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉద్యోగ నియామకాలు జరిపే ప్రాంతంలో ప్రత్యేకంగా 10 హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు సదుపాయం వంటివి కల్పించడం జరుగుతుందన్నారు.

జీవీఎంసీ అధికారులతో సమన్వయం చేస్తూ జనరేటర్లు, తగినంత మంది పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. వర్సిటీ పరిసరాలను, భవనాలలో టాయిలెట్స్ నిరంతరం శుభ్రం చేసే విధంగా ప్రత్యేకంగా వంద మంది వరకు జీవీఎంసీ శానిటరీ సిబ్బంది సహాయం తీసుకోవాలని, దీనికి సంబంధించి సంబంధిత అధికారులతో సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులకు అత్యవసర వైద్యం అందించడానికి 108 వాహనాలు, ఏయూ వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. పోలీసు సిబ్బంది సహకారం సైతం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఐఐఎం విద్యార్థుల అధ్యయనం....

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం విద్యార్థులు జాబ్ మేళాను ఒక ప్రాజెక్టుగా అధ్యయనం చేయాలని భావిస్తున్నారని, దీనికి అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు.పరిశ్రమల అవసరాలు, అవకాశాలు, విద్యార్థుల నైపుణ్యాలు, సామర్థ్యాలు తదితర అంశాలను వీరు అధ్యయనం చేస్తారన్నారు.

**విద్యార్థులకు అవకాశం....**

జాబ్‌మేళాలో వలంటీర్లుగా సేవలు అందించే విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన ఏర్పడుతుందన్నారు. వివిధ సంస్థల ఉన్నతాధికారులతో సమన్వయం చేయడం, పరిశ్రమల అవసరాలను, జాబ్ స్కిల్స్ తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. భవిష్యత్తులో వీరు ఉద్యోగాలకు ఇంటర్వ్యూలకు వెళ్లే సమయంలో పూర్తి ఆత్మవిశ్వాసంతో అడుగేసే అవకాశం కలుగుతుందన్నారు.

కార్యక్రమాన్ని ఈ నెల 22న ఎంపి వి.విజయసాయి రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించి పూర్తి వివరాలను మీడియాకు వెల్లడించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సమన్వయకర్త ఆచార్య బి.మోహన వెంకట రామ్, శ్యామ్ ప్రసాద్ రెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్య వజీర్ మహ్మద్, సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి, ఎన్.ఎం యుగంధర్, ఎన్.విజయ మోహన్, రమణ ఏయూ ఇంజనీర్ శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## భావితరానికి బంగరుబాటలు

రేపటి ఉద్యోగాలకు అత్యవసరమైన నైపుణ్యాలను గుర్తించడం, నేటి విద్యార్థుల్లో వాటికి ప్రోదిచేసేలా కార్యాచరణ రూపొందించడం, ఆ మేరకు పిల్లల సామర్థ్యానికి పదును పెట్టడం- నవతరం భవితకు బంగరుబాటలు వేసే విశిష్ట విధానాలివి. సింగపూర్, జర్మనీ ప్రభృత దేశాలు ఆ మేరకు ప్రత్యేక కార్యక్రమాలతో తమ విద్యార్థులను ప్రణాళికాబద్ధంగా సానపడు తున్నాయి. తద్భిన్నంగా కాలంచెల్లిన పాఠ్యప్రణాళికలతో దేశీయంగా చదువులు చట్టుబండలవుతున్నాయి. భారతీయ పరిశ్రమల సమాఖ్య భాగస్వామ్యంతో 'వీబాక్స్' సంస్థ వెలువరించిన 'ఇండియా నైపుణ్యాల నివేదిక-2021' ప్రకారం- దేశవ్యాప్తంగా నూతన ఎంసీఏ పట్టభద్రుల్లో ఉద్యోగాలు సాధించగలిగిన సమర్థులు కేవలం 22శాతం. పాలిటెక్నిక్ పరిస్థితీ అధ్వానమే! దాన్ని పూర్తిచేస్తున్న వారిలో మూడొంతుల మంది తగిన నైపుణ్యాలను ఒడిసిపట్టలేకపోతున్నారు. ఎంబీఏ, ఇంజినీరింగ్ విద్యార్థుల్లో సగంమందికి పైగా సామర్థ్యాల లేమితో ఉద్యోగాల సాధనలో వెలాతెలాపోతున్నారు. 'భారతరత్న' సీఎన్ఆర్ రావు గతంలో ఉద్ఘాటించినట్లు- పాఠ్యాంశాల నవీకరణలో చురుగ్గా వ్యవహరించని విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థలదే ఈ పాపం! పాఠ్యపుస్తకాల నుంచి పరీక్షల నిర్వహణ వరకు మేటవేసిన పలు సమస్యలతో బడి చదువులూ అదే తీరుగా వట్టిపోతున్నాయన్నది యథార్థం. కొవిడ్ మహమ్మారి విజృంభించి విద్యాప్రమాణాలు మరీ దిగనాసిపోయిన దుస్థితిలో... 2022-23 విద్యాసంవత్సరానికి బోధనా ప్రణాళికల హేతుబద్ధీకరణకు జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) సమాయత్తమవుతోంది. సంక్షోభ సమయంలో పిల్లలపై భారం తగ్గించేందుకు పాఠ్యపుస్తకాల్లో మార్పులుచేర్పులు చేయాలని ఆ సంస్థ తాజాగా నిశ్చయించింది. తరగతి గదిలో మూసవిధానాల దుష్ఫలితంగా భారతీయ విద్యార్థుల్లో అత్యధికులు జ్ఞానార్జనలో విఫలమవుతున్నారని యునిసెఫ్ లోగడే హెచ్చరించింది. దేశాభివృద్ధికి విఘాతకరమైన ఆ దురవస్థ తొలగిపోవాలంటే- అన్ని స్థాయుల పాఠ్యప్రణాళికలూ ఎప్పటికప్పుడు నవ్యతను సంతరించుకోవాలి. మార్కులు, ర్యాంకులే లక్ష్యంగా సాగే బట్టీ చదువుల్ని వదిలిపెట్టి భావితరానికి జీవన నైపుణ్యాలను అందించే మేలిమి విద్యావ్యవస్థను కొలువుతీర్చాలి! చిన్ననాటి నుంచే వృత్తివిద్యలను బోధిస్తే, ఏ దశలో చదువుకు దూరమైనా పిల్లలు తమ కాళ్లపై తాము నిలబడగలరన్నది మహాత్ముడి మేలిమి సూచన. దశాబ్దాలుగా దాన్ని నిర్లక్ష్యం చేసిన పాలకుల పుణ్యమా అని దేశీయ యువశక్తి నీరుగారిపోతూ, నిరుద్యోగ భూత కబంధ హస్తాల్లో విలవిల్లాడుతోంది. సమగ్ర శిక్షా పథకం కింద దేశవ్యాప్తంగా 14 వేలకు పైగా పాఠశాలల్లో దాదాపు 16 లక్షల విద్యార్థులకు వృత్తివిద్యా బోధన కొనసాగుతోందని కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో ప్రకటించింది. దేశీయంగా మొత్తం బడిపిల్లల సంఖ్య(పాతిక కోట్ల మందికి పైగానే)తో పోలిస్తే అది చాలా స్వల్పం. పాఠశాలల్లో వృత్తివిద్యలను సమధికంగా ప్రోత్స హిస్తూనే- డిగ్రీ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించిన 'జీవన్‌కౌశల్' ప్రణాళికను పూర్తిస్థాయిలో పట్టాలకు ఎక్కించాలి. 21వ శతాబ్ది నైపుణ్యాలైన సృజనాత్మకత, విమర్శ నాత్మక బుద్ధి కుశలత, సాంకేతిక ప్రజ్ఞ, సంభాషణ, సమస్యా పరిష్కార సామర్థ్యాలను విద్యార్థుల్లో ఇనుమడింపజేసేలా పాలకుల కార్యాచరణ పదునుతేలాలి. 2030 నాటికి 30 కోట్ల మంది భారతీయ యువతీ యువకు లకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రైస్‌వాటర్‌కూపర్స్, యునిసెఫ్ ఇటీవల ముందుకొచ్చాయి. కనీస మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరతతో కునారిల్లుతున్న పాఠశాలల స్థితిగతులు సత్వరం మెరుగు పడితేనే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పునాదులు పటిష్ఠ మవుతాయి. అంతర్జాతీయ శక్తిగా భారతదేశం వెలుగు లీనాలంటే- చదువుల్లో సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టి, భావి తరాన్ని నిపుణ మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు ముందడుగు వేయాల్సిందే!

# పైడితల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అమర్నాథ్



అనకాపల్లి రూరల్ (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా కొండపాక గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పరిశ్రమల మౌలిక వసతులు పెట్టుబడులు వాణిజ్య ఐటీ శాఖ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు, జిల్లా అధికార ప్రతినిధి మల్లిబాబు, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలకా రవి ,గ్రామ సర్పంచ్, 83 వ వార్డ్ ఇంచార్జ్ జాజుల రమేష్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మఒడి అమలులో మోసం

## : వంగలపూడి అనిత



విశాఖపట్నం: ఎన్నికల వేళ అందరికీ 'అమ్మ ఒడి' అంటూ హామీ ఇచ్చి ఓట్లు వేయించుకున్న జగన్ అధికారంలోకి వచ్చాక 'షరతులు వర్తిస్తాయి' అంటూ కొందరికే అందిస్తున్నారని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత విమర్శించారు. టీడీపీ విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు, పోలిట్బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ పిల్లల తల్లులందరికీ అమ్మ ఒడి ఇస్తామని నమ్మించి మోసం చేస్తున్నారని అన్నారు. 40 లక్షల మంది తల్లులకు మాత్రమే ఇస్తామంటున్నారు.అదీ ఒక్క పిల్లాడికే ఇస్తానని షరతు పెట్టడం విడ్డూరం.శానిటేషన్ కోసం వెయ్యి రూపాయలు అమ్మ ఒడి నుంచి కోత పెట్టారు.

మూడో విడత జూలై లో ఇస్తామంటున్నారు.

అప్పటికి పదోతరగతి విద్యార్థులు చదువు పూర్తి చేసుకుని ఇంటర్ కి వెళిపోతారు.జనవరిలో అమ్మవడి ఇస్తే ఖర్చు దండగని జూలైకి మార్చారు.

75 శాతం హాజరుశాతం వుంటేనే ఇస్తామని మెలిక పెట్టారు.కరోనా సమయంలో హాజరు శాతం తక్కువగా వుందని తెలీదా.విద్యుత్ బిల్లు 250 యూనిట్లు దాటితే అమ్మ ఒడి ఆపేస్తారా.

చదువుకునే ప్రతిబిడ్డకూ ఇస్తామని చెప్పి ఎందుకు షరతులు పెడుతున్నారు.అమ్మ ఒడి పథకానికి డబ్బులు ఇవ్వాలంటే మద్యం మీద వచ్చే ఆదాయంతోనే సాధ్యమని చెప్పడం బాధాకరం.

నాడు నేడు మౌలిక వసతుల కల్పన లోకూడా ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి.

కేంద్రం నుంచి వచ్చే 90 నిధుల వాటాతో చేసి తాను గొప్పలకు పోతున్నాడు.గురజాల రైల్వేస్టేషన్ వద్ద జరిగిన అత్యాచారం పై ప్రభుత్వం స్పందించలేదు.హోమ్ మంత్రులు రబ్బర్ స్టాంప్ లు గా మారారు.ఒకరు మారితే మరొకరు వచ్చారు.ఈ సమావేశంలో విశాఖ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, గణ గళ్ళ సత్య, ఈ తలపాక సుజాత,కేదారి లక్ష్మి, తోట శ్రీదేవి, లక్ష్మీ లావణ్య, పద్మ, పెందుర్తి మంగమ్మ, ఎం నిర్మల, జి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



అనంతగిరి, విజయభాను న్యూస్, అల్లూరిజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అనంతగిరి మండల కేంద్రంలో జరుతున్న. హెచ్ పీ సియల్, బంక్ స్థలం గురించి అనంతగిరి తహశీల్దార్ ఎమ్ వి. ప్ర సాద్ ఆధ్వర్యంలో అనంతగిరి మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్, కె .రాము స్థలాన్ని కలసి పరిశీలించారు, మరియు తాహాశీల్దార్ తో మాట్లాడం జరిగింది ఈ కార్యక్రమంలో MRI K. మహాదేవ్ VRA k. లింగమూర్తి లు పాల్గొన్నారు,

## పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి :చైత్ర బ.పాడ్యమి రా.11.20; చిత్ర ఉ.8.08; ప.వ. 1.31ల 3.03.

**ఆదివారం 17-04-2022**

a **మేషం** : వాదోపవాదాలకు దూరంగా ఉండటం మంచిది. నిరుద్యోగులకు ఒక ప్రకటన కొత్త ఉత్సాహం కలిగిస్తుంది. స్త్రీలకు ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆర్థిక స్థితి మెరుగుపడటంతోపాటు రుణ విముక్తులు అవుతారు. b **వృషభం** : వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకం. స్త్రీలకు వస్త్రములు, అలంకరణలు, విలాస వస్తువుల పట్ల ఆకర్షణ పెరుగుతుంది. వాణిజ్య ఒప్పందాలు, స్థిరచరాస్తుల లావాదేవీల్లో ఏకాగ్రత వహించండి. గత కొంతకాలంగా మీరు అనుభవిస్తున్న ఒత్తిళ్లు, చికాకులు క్రమంగా తొలగిపోతాయి. c **మిథునం** : ఉద్యోగస్తుల సమర్థతకు మంచి గుర్తింపు లభిస్తుంది. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరగలదు. స్త్రీలు భేషజాలకు, మొహమాటాలకు పోవటం మంచిది కాదు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. విద్యార్థులకు ధ్యేయంపట్ల ఏకాగ్రత చాలా అవసరం. d **కర్కాటకం:** అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. లీజు, ఏజెన్సీ, స్థిరాస్తుల కొనుగోళ్ల విషయంలో తొందరపాటుతనం కూడదు. దంపతుల మధ్య కలహాలు తలెత్తే ఆస్కారం ఉంది. ఏజెంట్లు, మార్కెటింగ్ రంగాల వారి టార్గెట్లు పూర్తి కాగలవు. సేవ, సాంఘిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. దేవాల యాలను దర్శిస్తారు. e **సింహం:** కుటుంబ సమస్యలు తీరి, ఆర్థిక పరిస్థితిలో ఆశాజనకమైన మార్పులు సంభవిస్తాయి. పాత మిత్రుల కలయికతో మీలో మార్పు వస్తుంది. విద్యార్థుల ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకరిస్తారు. తలపెట్టిన పనులు కొంత ఆలస్యంగా నైనా పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అయ్యే సూచన లున్నాయి. f **కన్య:** ఆస్తి వ్యవ హారాల్లో ముఖ్యుల ప్రతిపాదనల్ని వ్యతిరేకిస్తారు. గృహ నిర్మాణాలు, మరమ్మత్తులు చేపడతారు. ఉద్యోగస్తులకు తోటివారితో సమస్యలు తలెత్తుతాయి. నిరుద్యోగ యత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. ప్రైవేటు సంస్థలలోని వారికి నిరుత్సాహం కలిగి స్తుంది. g **తుల:** ఆర్థిక లావాదేవీలు, కీలకమైన వ్యవహారాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. స్త్రీలకు చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. నిత్యా వసర వస్తు వ్యాపారులకు, స్టాకిస్టులకు కలసిరాగలదు. కుటుంబ సౌఖ్యం, ఆత్మీయులతో వినోదాలు వంటి శుభ పరిణామాలుంటాయి. h **వృశ్చికం:** స్త్రీల మాటకు వ్యతిరేకత ఎదురవుతుంది. విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనలకు గురవుతారు. ఉద్యోగయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. ప్రయాణాల్లో తగు జాగ్రత్తలు తీసు కోవలసి ఉంటుంది. దూరపు బంధువుల నుంచి బహుమతులను అందుకుంటారు. చేతి వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. i **ధనుస్సు:** స్త్రీల ఆలోచనలు పొదుపు దిశగా కొన సాగు తాయి. దైవదీక్షలు, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగు తుంది. విద్యార్థులు, ఉపాధ్యాయుల తీరును గమనించి మెలగాల్సి ఉంటుంది. నూతన పెట్టుబడులు, టెండర్లు అనుకూలిస్తాయి. j **మకరం:** విద్యార్థులు నిరంతర కృషివల్ల అభివృద్ధి పొందుతారు. భాగస్వామిక చర్చల్లో మీ ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తుంది. ఆస్తి వ్యవహారాలకు సంబంధించి సోదరులతో ఒక అవ గాహనకు వస్తారు. వృత్తుల వారికి, ఏజెంట్లు, బ్రోకర్ల శ్రమకు తగిన ఆదాయం లభిస్తుంది. గృహ నిర్మాణాలు, మరమ్మత్తులు అనుకూలిస్తాయి. k **కుంభం:** రాబడికి మించిన ఖర్చులు, చెల్లింపులవల్ల స్వల్ప ఆటుపోట్లు తప్పవు. ప్రింటింగ్, బైండింగ్ పనివారలకు మందకొడిగా ఉంటుంది. ఇచ్చిపుచ్చుకునే వ్యవ హారాలలో ఏకాగ్రత అవసరం. ఉద్యోగస్తుల కార్యదీక్ష, L **మీనం:** దైవదీక్షలు, సామాజిక సేవలపట్ల ఆసక్తి పెరుగుతుంది. వృత్తుల వారికి అన్ని విధాలా కలసి రాగలదు.

# స్వామివారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

*- శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా*



కంచరపాలెం (విజయభాను న్యూస్) : ఆయురారోగ్య ఐశ్వర్య ప్రదాత శక్తిని ధైర్యాన్ని విజయాన్ని చేకూర్చే శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మాజీమంత్రి ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు.

మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు శనివారం గ్రేటర్ విశాఖ 54వ వార్డు ఊర్వశి జంక్షన్ వద్ద గల శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయం లో చైత్ర పౌర్ణమి సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు,గుడి ధర్మకర్త కృష్ణ, పవన్, చందు, 54వ వార్డు ప్రెసిడెంట్ కుట్టా కార్తీక్, శేఖర్, ఆదినారాయణ, తోట నగేష్, సుధా, సోమేష్,,తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత జిల్లా, పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కిరెడ్డి జగదీష్ జిల్లా పార్టీ కార్యదర్శి జాన్, వాసుపల్లి రాజు, గొంప ధర్మ, పి వి వసంతరావు, వార్డు ప్రెసిడెంట్ లు నమ్మి రవి కుమార్, ముక్కా శివ, కన్నం వెంకటరమణారావు, భరణకాన రాజు సెక్రటరీ నరేంద్ర కుమార్, పుక్కళ్ళ పైడికొండ, రాజారావు, గొర్లె అప్పారావు, సనపల వరప్రసాద్, హరీష్,, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.



**విశాఖలో ఘనంగా హనుమజ్జయంతి**

**అక్కయ్యపాలెం నుంచి బీచ్ రోడ్ పార్క్ హోటల్ వరకూ బైక్స్ ర్యాలీ పార్క్ హోటల్ జంక్షన్ నుంచి ఆర్కే బీచ్ వరకూ శోభాయాత్ర కార్యక్రమంలో వందలాది బైకులతో పాల్గొన్న యువతీ యువకులు జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో మార్మోగిన విశాఖ ప్రధాన మార్గాలు బీచ్ లో శోభాయాత్రలో భాగంగా భజనలు, కోలాటాలు, తీన్మార్, యుద్ధ విన్యాసాలు కార్యక్రమంలో పాల్గొన్న సంఘ్ పరివార్, బిజెపి నేతలు కార్యకర్తలు**

# డిఐజిఐపిఇ
# ప్రాంగణ ఎంపికలు



పరవాడ (విజయభాను న్యూస్) : స్థానిక గొన్నా కళాశాలలొ డిఐజిఐపిఇ పిన్ టెక్ ప్రవేట్ లిమిటెడ్ వారు క్యాంపస్ డ్రవ్ నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో 10 మంది ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో గొన్నా కళాశాల సెక్రటరీ హేమ చంద్ నాయుడు విద్యార్ధులను ఉద్దేశించి మాటాడుతూ పైనల్ ఇయర్ విద్యార్ధులు క్యాంపస్ డ్రైవ్ లో వచ్చిన అవకిశాలను ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలానీ అరోధించాలానీ కోరారు.

# వైభవంగా శ్రీ దుర్గమ్మ ఆలయ నిర్మాణం
## విగ్రహా ప్రతిష్ఠ మహొత్సవం



గాజువాక (విజయభాను న్యూస్ ): జీవీఎంసీ 87 వ వార్డ్ పరిధిలో గల సిద్ధార్థ నగర్ లో శ్రీ దుర్గమ్మ ఆలయ నిర్మాణం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శనివారం వైభవంగా నిర్వహించారు భక్తురాలు, దాసురాలు అమ్మాజీ అమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో

ముఖ్య అతిధిగా గాజువాక వైస్సార్సీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని విగ్రహ ప్రతిష్ట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్ధ ప్రసాదలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కోమటి శ్రీనివాస్, చిత్రాడ వెంకటరమణ, బొడ్డ గోవిందా,దుగ్గపు దాన ప్పలు, ప్రగడ శ్రీనివాస్, బలిరెడ్డి నాగేశ్వరరావు, ఆడారి శ్రీను,ఎస్.గణపతి, నాయక్, సత్తిబాబు, కనక లక్ష్మి, సత్యవతి, అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ మనవడును కలిసిన ఎమ్మెల్యే అశోక్




యానాం (విజయభాను న్యూస్) : భారత రాజ్యాంగశిల్పి, విశ్వజ్ఞాని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మనవడు, టి.బి.ఎస్.ఐ.జాతీయ అధ్యక్షుడు భీమ్ రావు యశ్వంత్ అంబేడ్కర్ ను యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కలిశారు. ఈతకోటలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ సభకు యశ్వంత్ అంబేడ్కర్ శనివారం విశ్చేశారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్ర వరంలో ఆయనను ఎమ్మెల్యే అశోక్ కలిసి కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ శాలువాతో ఘనంగా సత్కరిం చారు.అంబేడ్కర్ మనవడును కలవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అశోక్ అన్నారు. యశ్వంత్ అంబేడ్కర్ ప్రకాష్ అంబేడ్కర్ కు సోదరుడు అవుతారు.

# యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి ని కలిసిన
# పుదుచ్చేరి ఆల్ ఇండియా కన్వీనర్
## మహిళా మోర్చా మీట్అధ్యక్షురాలు డాక్టర్ జయలక్ష్మి



వీరిరువురి భేటీ అనంతరం యానంమహిళా మోర్చా కమిటీకి సంబంధించి పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆమె ఎమ్మెల్యే గొల్లపల్లి ని కోరారు. అలాగే యానం ప్రాంతీయ పరిపాలన అధికారి,అమన్ శర్మ ను కలిశారు. అనంతరం యానం వెంకట్ నగర్ లో ఉన్న అంగన్వాడి సెంటర్ ను పరిశీలించారు గర్భిణి స్త్రీలు పౌష్టికాహారం, సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్ ప్రక్రియలో భాగంగా ఆశా వర్కర్ లను జయలక్ష్మి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యానం బిజెపిమండల ఇంచార్జ్ కనకల రామదాసు, మహిళా చైర్ పర్సన్, లక్ష్మీ బాయి, నరహరిశెట్టి సత్యనారాయణ,యాళ్ల లక్షణరావు,జ్యోతి తదితరులు ఆమె వెంట ఉన్నారు.

# నేషనల్ లెవెల్ చెస్ టోర్నమెంట్ విజేత
## 'శివ శ్రీ' ని సత్కరించిన లయన్స్ క్లబ్ సభ్యులు



అన్నవరం (విజయభాను న్యూస్) : ఆలిండియా సివిల్ సర్వీస్ టోర్నమెంట్ ఢిల్లీ లో నిర్వహించిన చెస్ పోటీల్లో రెండో స్థానంలో నిలిచిన "శివ శ్రీ" ని అన్నవరం లయన్స్ క్లబ్ సభ్యులు డొంకాడ గిరి,మార్నీడి.సత్య అర్జునరావు (సత్తిబాబు), గుర్రాజు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అల్లాడ వెంకటేశ్వరరావు, పర్వత వీరేష్, అనకాపల్లి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆదుకోకపోతే
# ఆత్మహత్యలే శరణ్యం



మాట్లాడుతున్న చిన్నయ్యపడాల్

కొయ్యూరు(విజయభాను న్యూస్) : జీడి మామిడి తోట రైతులను ప్రభుత్వ ఐటిడిఎ నష్టపరిహారం ఇచ్చి ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోనంగి చిన్నయ్యపడాల్ ఆవేదన చెందారు. శనివారం కొయ్యూరు మండలంలో గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సరుమూర్తి సూరిబాబు, వై.అప్పల నాయుడుతో కలిసి అగ్గి తెగులతో నష్టపోయిన జీడిమామిడి రైతుల వద్దకు వెళ్లి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. ఆ రోజుల్లో ఐటిడిఎ ప్రోత్సాహంతో ఆర్థికంగా లాభపడేం దుకు జీడి మొక్కలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు ఐటీడీఏ పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. మండలంలో సుమారు 15 వేల కుటుంబాలు 20 వేల ఎకరాల్లో జీడి మామిడి తోటలు సాగు చేస్తున్నారని, సంవత్సరానికి వచ్చేది ఇదే ఆదాయం అని మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. ఎకరానికి 20 వేల రూపాయలు ఖర్చవుతుందని తోటంతా బాగుంటే 70 వేల రూపాయలు సుమారుగా వస్తుందని, ఇప్పుడు అగ్గితెగులు రావడం వలన పెట్టుబడి కూడా చేతికి వచ్చే అవకాశం లేదని అన్నారు. ప్రభుత్వం ఐటిడిఎ స్పందించి కనీసం పెట్టుబడి అయినా ఇవ్వకపోతే మా బతుకులు ఆత్మహత్య లకు దారితీస్తాయని ఆందోళన చెందారు. ప్రభుత్వం స్పందించకపోతే జీడి మామిడి రైతులు అందరు కలిసి నూతన అల్లూరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జీడి మామిడి రైతులు, కాకరి రాంబాబు, రాజబాబు, గోకిరి కుమారి, నర్సి జయలక్ష్మి, జె. పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ రక్ష పుస్తకాలు పంపిణీ



భీమునిపట్నం : హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా శనివారం తగరపువలస జంక్షన్ లో ఉన్న హనుమాన్ మందిరం, షిరిడీ సాయిబాబా మందిరం వద్ద భక్తులకు 1,2 వార్డ్ అధ్యక్షురాలు శీరపు రామలక్ష్మి శ్రీరామ రక్ష పుస్తకాలు అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరాముని భక్తుడు హనుమాన్ అనీ,ఈ రోజు హనుమాన్ జన్మదినం పురస్కరించుకుని ఈ శ్రీరామ రక్ష పుస్తకాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందనీ తెలిపారు. హనుమాన్ ఆలయంలోకి వచ్చిన ప్రతీ ఒక్కరికి ఈ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కో కన్వీనర్ ధరణి,. కురుమ్మేళ్ల. కవిత , రేఖ కరుణ, గుజ్జు నర్సు బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయల్ రిక్రియేషన్ క్లబ్ లో
# పోలీసులు, అధికారుల తనిఖీలు
# నోటీసులు జారీ

యానాం (విజయభాను న్యూస్) : కేంద్ర పాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గంలో రాయల్ రిక్రియేషన్ క్లబ్ పేరుతో నిర్వహిస్తున్న 13 కార్డ్స్ రమ్మీ క్లబ్ ను శుక్రవారం సాయంత్రం పోలీసులు, అధికారులు తనిఖీలు నిర్వహించారు స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరిపాలనాధికారి అమన్ శర్మ ఆదేశాలతో ఎస్ పి బాలచంద్రన్ సి ఐ గూటం శివ గణేష్ ఇంచార్జ్ డిప్యూటీ తాసిల్దారు జై చంద్రన్న లు రాయల్ క్లబ్ తనిఖీ చేశారు అనంతరం నిర్వాహకుల నుండి పలు అనుమతులను కోరినప్పటికీ ఇచ్చేందుకు వారు సముచితంగా లేకపోవడంతో అక్కడ లభించిన పలు ఆధారాల మేరకు క్లబ్ తాత్కాలికంగా నిలిపివేయాలని శనివారం అదికారులు ఆదేశాలు జారీ చేసారు ఈ క్లబ్ పై ఎ స్పి అదేశాల మేరకు పలువురి పై కేసు నమోదు చేసి దరియాప్తు చేస్తునట్టు సి ఐ గూటం శివ గణేష్ తెలిపారు.

# సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి
# రూ.2,00,000/- విరాళాలు



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి కాకినాడ జిల్లా కాకినాడ మైతి నివాసము సిద్దార్ధ నగర్ కు చెందిన ఇప్పర్ల.తిరుపతి రావు రూ.1,00,000/- విరాళమును, కొప్పాక. నీలిమ రూ.1,00,000/- దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాథ రావు కు అందజేసి ప్రతీ సంవత్సరము దీనిపై వచ్చు వడ్డీతో అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు.ఈ కార్యక్రమంలో పిఆర్వో కొండలరావు, డిఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత హెూమియో
# మెడికల్ క్యాంపు

భీమునిపట్నం(విజయభాను న్యూస్) : స్థానిక చిన్నబజారు కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు(ఆదివారం) "49వ ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు" నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు.ఈ మెడికల్ క్యాంపులోఅన్నిరకాల వయసుల వారికి, అన్ని వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితముగా హెూమియో మందులు ఇస్తారనీ చెప్పారు. అనుభవజ్ఞులైన వైద్యులచే పరీక్షలు నిర్వహిస్తామనీ తెలిపారు. ఈ అవకాశాన్ని భీమిలి పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరూ వినియోగించుకోగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమం కోవిడ్ , నిబంధనల ప్రకారం జరుపబడునని, ఇక్కడికి వచ్చే ప్రతీ ఒక్కరూ విధిగా మాస్క్ ధరించి రావలెననీ ఆయన చెప్పారు.

# వనదుర్గమ్మవారి ఆలయంలో
# ఘనంగా ప్రత్యంగిరా హెూమం



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో పౌర్ణమి పర్వదినం సందర్భంగా క్షేత్ర రక్షకురాలైన వనదుర్గమ్మవారి ఆలయంలో శనివారం ఘనంగా ప్రత్యంగిరా హెూమం నిర్వహించారు.దుష్ట శక్తులను రక్షించేది, శత్రువుల భాధల నుండి రక్షణ కొరకు సకల కార్యముల యందు విజయం చేకూర్చడానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవతా హెూమాన్ని లోక శ్రేయస్సు కొరకు,సర్వజనహితం కొరకు దేవస్థానం వారు ఘనంగా ప్రత్యంగిరా హెూమం నిర్వహించారు.ముందుగా విఘ్నేశ్వరుని పూజ చేసి ప్రత్యంగిరా దేవతా వేద మంత్రాలను పారాయణము చేస్తూ హెూమాన్ని చేసారు.అనంతరం వేద మంత్రోఛ్చారణలు,మంగళ వాయిద్యాలు నడుమ సుగంధ భరిత ద్రవ్యాలను షోడశోపచార పూజలు చేసి మహా పూర్ణహుతి సమర్పించారు.పూజా కార్యక్రమాలు అర్చకులు చల్లపల్లి.ప్రసాద్ శర్మ,కూచిభట్ల.ప్రసాద్,చిట్టెం.వాసు,చిట్టెం.నగేష్ మరియు వేద పండితులు,వైదిక బృందం ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పాల్గొన్నారు.

## ఆకట్టుకునేలా నడాబెట్ సీమా దర్శన్ ప్రాజెక్ట్

విశాఖపట్నం : నడాబెట్ సీమా దర్శన్ ప్రాజెక్ట్ తో బనస్కాంత ఇప్పుడు భారతదేశానికి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్గా మారిందని ఆ ప్రాజెక్ట్ రూపకర్తలు వ్యాఖ్యానించారు.బనస్కాంతలోని నడాబెట్లో భారత్-పాక్ సరిహద్దు సమీపంలో సరిహద్దు వీక్షణ కేంద్రమైన సీమ దర్శన్ ప్రాజెక్ట్ను కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా జాతికి అంకితం చేశారన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. . ప్రతి సవాలు సమయంలో, బీఎస్ఎఫ్ జవాన్లు తమ ప్రాణాలను పట్టించుకోకుండా దేశానికి సేవ చేశారని పేర్కొన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ దార్శనికత వల్లే నడాబెట్లో సీమ దర్శన్ ప్రాజెక్టు రూపుదిద్దుకుందన్నారు. ఈ ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు ఈ ప్రాజెక్ట్ సహాయపడుతుందని రానున్న పదేళ్లలో ఈ ప్రాంతంలో లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. నడాబెట్ సీమ దర్శన్ ప్రాజెక్టు వల్ల బనస్కాంత జిల్లా మొత్తం దేశంలోనే సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్గా నిలుస్తుందని అన్నారు. బీఎస్ఎఫ్ జవాన్ల రోజువారీ జీవితాలను దేశం పట్ల వారి ప్రేమను సామాన్య ప్రజలు దగ్గరి నుండి చూసేందుకు వీలుగా ఈ ప్రాజెక్ట్ ప్రారంభించబడిందని చెప్పారు. సీమ దర్శన్ ప్రాజెక్ట్ లో పర్యాటకులకు అత్యాధునిక సౌకర్యాలు, ప్రత్యేక ఆకర్షణలు బోర్డర్ టూరిజంను ప్రోత్సహించడానికి టి-జంక్షన్, జీరో పాయింట్ టి-జంక్షన్ నుండి జీరో పాయింట్కి అనుసంధానించే రహదారిపై పర్యాటక శాఖ వివిధ అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు.

# సత్యదేవుడ్ని దర్శించుకున్న మంత్రి విశ్వరూప్



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే.విశ్వరూప్ శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు,పిఆర్వో కొండలరావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేయగా ఈవో త్రినాధరావు శ్రీ స్వామివారి శేష వస్త్రమును,శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటి సారిగా అన్నవరం వచ్చిన మంత్రి విశ్వరూప్ కు ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్,స్దానిక గ్రామ సర్పంచి శెట్టిబత్తుల.కుమార్ రాజా,వైస్ ప్రెసిడెంట్ బొబ్బిలి.వెంకన్నబాబు,వైస్ ఎంపిపి ధారా.వెంకట రమణ,ఎంపిటిసి దడాల.సతీష్, కొండపల్లి. అప్పారావు,వీర్ల. సూరిబాబు, బొమ్మిడి.సత్తిబాబు మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.మంత్రి దర్శనం అనంతరం కొండపై వినాయక అతిధి గృహం లో స్దానిక విలేకరులతో మాట్లాడుతూ డీజిల్ రేట్లు వలెనే ఆర్.టి.సి చార్జీలు పెంపు అనివార్యమైనదని,డీజిల్ సెస్ పేరుతో రాష్టం లో ఆర్.టి.సి బస్ రేట్లు పెంచడమైందని,ప్రజలపై భారం మోపడం ప్రభుత్వానికి బాధాకరం అయినా ఇటీవల డీజిల్ రేట్లు విపరీతంగా పెరగడం కారణమని,ప్రజలు కూడా అర్థం చేసుకోవాలని అన్నారు.ఈ పరిస్థితిల్లో ఏ ప్రభుత్వం ఉన్నా రేట్లు పెంచక తప్పదని.సామాన్య ప్రజానీకానికి ఎక్కువ భారం ఉండకూడదన్న ఉద్దేశ్యంతో పల్లె వెలుగు బస్ లపై రూ.2/-,ఎక్స్ ప్రెస్ కు రూ. 5/-,లక్సరీకి రూ.10/- చొప్పున రేట్లు పెంచామని మంత్రి విశ్వరూప్ అన్నారు. డీజల్ సెస్ తగ్గితే మరలా రేట్లు తగ్గించడానికి ప్రయత్నం చేస్తామన్నారు. ప్రతిపక్షాలు తమ ఉనికిని చాటుకోవడానికి ఆందోళనలు చేస్తున్నాయని విమర్శించారు.తిరుపతిలో పొల్యూషన్ తగ్గించాలని ఎలక్ట్రికల్ బస్ లు ప్రవేశ పెడుతున్నామని,మే15 న ముఖ్యమంత్రి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించి,విడతల వారీగా రాష్టం లో ప్రధాన నగరాల్లో కూడా నడుపుతామన్నారు.శిథిలావస్థకు చేరుకున్న బస్ లు స్థానే సుమారు 1000 కొత్త బస్ లు అద్దె ప్రాతిపదికన తీసుకోవడానికి టెండర్లు కూడా ఖరారు అయినట్లు మంత్రి తెలిపారు.ఈ సమావేశం లో రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అగ్నిమాపక వారోత్సవాలు లో భాగంగా ఆనందపురం హైస్కూల్ లో మాక్ డ్రిల్



ఆనందపురం(విజయభాను న్యూస్) : అగ్నిమాపక వార్షికోత్సవాలు ఈనెల 14 నుంచి 20 వరకు జరుగుతున్న నేపథ్యంలో అగ్నిమాపకధళాధికారి షేక్ మదీనా ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది శనివారం ఆనందపురం జిల్లా పరిషత్ హైస్కూల్ లోఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులుకు అగ్నిప్రమాదాలు పై అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, అగ్నిప్రమాద నివారణ పద్ధతులను తెలియ పరస్తూ అగ్నిమాపక వాహనంతో వివిధ రకాల బ్రాంచ్ పైపులు ఉపయోగించి నీటిని వెదజల్లే పద్ధతులను స్కూల్ లో ప్రదర్శిం చారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది: ఎల్.ఎఫ్ డి అర్జున,గోవింద, ఎల్ ఎఫ్ కె.. చక్రవర్తి, మల్లునాయుడుపి.శివాజీ రాజు, మూర్తి, వెంక ట్రావ్. తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సింహాద్రి నాధుని కి తిరుమంజనం చూర్ణోత్సవం వసంతోత్సవాలు






సింహాచలం (విజయభాను న్యూస్) : : శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామి వారి వార్షిక కల్యాణోత్సవాలలో భాగంగా శనివారం గంగధారలో స్వామివారి తిరుమంజనోత్సవం ఆగమోక్తంగా వైదికులు నిర్వహించారు. సింహాచలేశుని ప్రతినిధిగా కళ్యాణమూర్తి గోవిందరాజస్వామి దేవేరులు యజ్ఞమూర్తి చక్రంపెరుమాళ్ తో పాటు ఆళ్వారులు గంగధారకు తరలివచ్చి పంచామృతాభిషేకం స్నపన తిరుమంజనం జరిపించుకున్నారు. ఆస్థానాచార్యులు డాక్టర్ టీపీ.రాజగోపాల్ హవల్దార్ గోపాల్ పర్యవేక్షణలో పురోహితుడు కరి సీతారామాచార్యులు సింహగి పవన్ కుమారాచార్యులు.అప్పాజీ నరసింహాచార్యుల పరివారం ఆగమశాస్త్రానుసారం వేడుక నిర్వహించారు.

ఈవో ఎం.వి.సూర్యకళ ఏఈవో తిరుమలేశ్వరరావు పర్యవేక్షకులు అప్పల నాయుడు ధర్మ కథలు గంట్ల శ్రీను బాబు. సువ్వాడ శ్రీదేవి. శ్రీ దేవి వర్మ రాజేశ్వరి, రాధ,వంకాయల నిర్మల, రామ, సంపంగి శ్రీనివాసరావు. పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, గేదెల వరలక్ష్మి, పి ఆర్ ఓ నాయుడు తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి.అమ్మవార్లను ఆలయము లో కి తోడ్కొని వచ్చారు.





## పౌర గ్రంథాలయంలో శుభ కృత నామ సంవత్సర ఉగాది పురస్కారాలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : శ్రీ గాయత్రి దేవి చారిటబుల్ ట్రస్ట్ మరియు విశాఖ వాయిస్ సాయంకాల దినపత్రిక సంయుక్తంగా బీవీకే కాలేజ్ ఎదురుగా ఉన్న పౌర గ్రంథా లయంలో శుభ కృత నామ సంవత్సర ఉగాది పురస్కారాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది జీవిత సాఫల్య పురస్కారం అవార్డును మరియు సేవా ప్రపూర్ణ అవార్డులను వివిధ రంగాల్లో సేవలం దించిన ప్రముఖులకు అందజేయడం జరిగింది జీవిత సాఫల్య పురస్కారం అవార్డు గ్రహీతలు గా సి ఎస్ రావుs) రిటైర్డ్ 2 ఎస్ దివాకర్ కి( రిటైర్డ్ అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్) 3 సూర్యారావు (సాహిత్యవేత్త) 4 బి రామారావు (రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జ్ )5 ఆర్ వి గోవిందరావు నాయుడు గారికి (ఆర్ వి కాలేజెస్ మరియు శ్రీ బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు )అవార్డు అందుకోవడం జరిగింది అలాగే వివిధ రంగాల్లో సేవలందించిన 13 మంది కి సేవా ప్రపూర్ణ ఈ అవార్డు ప్రధానం చేయడం జరిగింది గంట్ల శ్రీను బాబు సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ దాడి అన్నపూర్ణ గాఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఏపీ చైర్మన్ ఎస్ అన్నాజీ రావు బీసీ లీడర్ డాక్టర్ ఎం. తమ్మి నాయుడు,డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ జనరల్ సెక్రటరీ., యాద కుమార్, శ్రీ విష్ణు స్కూల్ ప్రిన్సి పాల్ ఫిలిమ్ స్టార్ డైరెక్టర్ .దొడ్డి బాబు ఆనంద్, .ఎం భాస్కర్, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు. అయ్యల నాయుడు ట్రస్ట్ వ్యవస్థాపకులు సూరాడ అప్పారావు, స్వామి వివేకానంద సంఘం వ్యవస్థాపకులు ఈ కార్యక్రమానికి కళా హాస్పిటల్ ఎండి డాక్టర్ రమణ మూర్తి స్కూల్స్ స్టేట్ జనరల్ సెక్రటరీ బి వి మురళి మనోహర్ హాజరయ్యి అవార్డు గ్రహీతలకు సన్మానం నిర్వహించారు.

# తెలుగు కట్టుబొట్టు లో మెరిసిన తెలుగమ్మాయిలు

**- సంస్కృతి, సాంప్రదాయాన్ని చాటి చెప్పేలా మెగా ఫైనల్ పోటీలు నిర్వహించి ఔరా అనిపించిన ఈవెంట్ డైరెక్టర్ వీరుమామ**

**- తెలుగమ్మాయి లో 20 మంది యువతులు , తెలుగు మహిళా విభాగాలలో 20 మంది మహిళలు**

**- నువ్వా , నేనా అంటూ హంస నడకలతో పోటీ**

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మన భారత దేశం లో తెలుగు బాష కు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, ఇలాంటి కార్యక్రమాలు వలన అవి మరింతగా పెరగటానికి దోహత పడతాయని నాగేశ్వరరావు అన్నారు. సెంటురియాన్ యూనివర్సిటీ ఉపకులపతి రాజు మాట్లాడుతూ ఎన్నో ఈవెంట్లు చుసిన ఈ ఈవెంట్ తెలుగు కి అద్దం పాడుతుంది అని అన్నారు. అన్నారు. కార్యక్రమం లో యువతులు మరియు మహిళలు తెలుగు సంప్రదాయాన్ని చాటి చెప్తూ పాపిడి బిళ్ళ, దండ వొంకీలు, ఒడ్డాణం, పూలు, గాజులు ,పట్టీలు పెట్టుకుని అచ్చమైన పదహారణాల తెలుగమ్మాయిలా అలరించారు. కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్, గ్రీన్ ఫీల్డ్ సంగీతా , తరుణీ సత్యనారాయన, ఛాంబర్ అఫ్ కామర్స్ అల్లా లీల రాణి మాట్లాడుతూ మహిళల కోసం ఇలాంటి కార్యక్రమాలు విశాఖ లో మరిన్ని జరగ లి అని అభిప్రాయపడ్డారు. , పీలా వెంకట లక్ష్మి , రోటరీ క్లబ్ సెంటీనియల్ సభ్యులు మరియు అధిక సంఖ్యలో విశాఖ వాసులు పాల్గొన్నారు. అలాగే విశిష్ట తెలుగు పురస్కారాలను మంగు సుజాత కు, పాలూరి శేషమాంబ ,శారద, రిపోర్టర్ శిరీష,డాక్టర్ సురేష్ బాబు, శ్రీరామ్, బాదంగీర్ సాయి లకు అందించారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా స్నేహ చౌదరి, డాక్టర్ ప్రత్యుష, లీల జగన్, గీత, సంతోష్ వ్యవహరించారు. సినీ నేపధ్య గాయకుడు మధు తన యాంకరింగ్ తో అలరించారు.అలాగే వీరుమామ 4 గురు పేద విద్యార్థులకు నాలుగు వేలు చొప్పున ఆర్థిక సాయం స్నేహ చౌదరి చేతుల మీదుగా అందించారు.

మొదటి ముగ్గురి తో పాటు పది మందికి సుబ టైటిల్స్ అందించారు.

# వై.యస్.ఆర్.సి.పి. మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ




సీతమ్మధార (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల ఏప్రిల్ 23, 24 తేదీలలో ఆంధ్రయూనివర్సిటీ వై.వి.యస్ మూర్తి ఆడిటోరియంలో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ మెంబర్ శశికళ,కార్పొరేటర్లు పి.ఉషశ్రీ,కె.కామేశ్వరి, సీనియర్ నాయకులు ఆళ్ల శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, వార్డు అధ్యక్షులు నీలి రవి,పైడి రమణ, కె.పి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాసరావు,డైరెక్టర్లు పైడి శ్రీను,నూకరాజు, అఫ్రోజ్,ప్రసన్న రెడ్డి,దిడ్డి రమేష్, గంగా మహేష్, సునీల్, సూర్య, సంతోష్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.ం

# మొదటి రోజు 4,784మందికి ఉద్యోగాలు

- జాబ్ మేళా నిరంతర ప్రక్రియ
- రాష్ట్రంలో నిరుద్యోగం పోయే వరకు కొనసాగింపు
- మేళాను ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి





తిరుపతి (విజయభాను న్యూస్) : తిరుపతిలో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు మొదటి రోజు శనివారం 4,784మందికి ఉద్యోగాల సాధించినట్టు వైఎస్సార్ సిపి జాతియ ప్రధాన కార్యదర్శి,రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతిలో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు రాయలసీమ ప్రాంతాల నుంచి 40వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. తొలిరోజు జాబ్ మేళాకు పది, ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, పీజీ, బీఈ, బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ తదితర విద్యార్హత కలిగిన అభ్యర్థులు మొత్తం 15,750మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. పది, ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్హతతో 7,500మంది అభ్యర్థులు హాజరయ్యారని, వారిలో 2,347మంది, డిగ్రీ విద్యారతతో 5,700మందిలో 1,700మంది, బీఈ, బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ విద్యార్హత కలిగిన అభ్యర్థులు 737మందిలో 410మంది ఐటీ ఉద్యోగాలు,

మొత్తం 4,784మంది అభ్యర్థులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు.

ఉద్యోగాలు సాధించిన ఉద్యోగుల్లో కొందరికి రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, తిరుపతి ఎంపి గురుమూర్తి చేతుల మీదుగా ఆఫర్ లెటర్లను అందజేశారు. మరో వారంలోపు ఉద్యోగాలు సాధించిన వారందరికి ఈమెయిల్, పోస్టు ద్వారా ఆఫర్ లెటర్లు అందించనున్నట్లు ఆయన తెలిపారు.

తిరుపతి జాబ్ మేళాకు వేలాదిగా తరలివచ్చిన ఉద్యోగార్థులందరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఇక్కడ అన్ని రకాల విద్యార్హతలకు తగిన ఉద్యోగావకాశాలు ప్రఖ్యాత కంపెనీల్లో కల్పిస్తున్నాంట్టు చెప్పారు. అవకాశాలను అందుకోవడం ఇక మీ వంతు,యువశక్తి ఉత్పాదక శక్తిగా మారితే తలసరి ఆదాయం, దేశ జీడీపీ కూడా పెరుగుతుందని ఆయన వెల్లడించారు.

ఈ జాబ్ మేళా రాయలసీమ నిరుద్యోగ యువత నుంచి విశేష స్పందన వస్తోందన్న ఆయన ఎల్జీ, హెచ్సీఎల్, అపోలో, కియామోటార్స్ తదితర దాదాపు 147 కంపెనీలు ఈ జాబ్ మేళాలో యువతకు ఉద్యోగాలిస్తున్నాయని ఉద్యోగార్థులందరూ వారి విద్యార్హతకు తగిన మంచి ఉద్యోగాలు పొందాలని మనసారా కోరుకుంటున్నట్టు ఆయన చెప్పారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన మెగా జాబ్ మేళా నిరంతర ప్రక్రియ అని, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రూపుమాపే వరకు కొనసాగుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి తెలిపారు.




తిరుపతి శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ వేదికగా నిరుద్యోగులకు ఉద్యోగావకాశం కల్పించే లక్ష్యంతో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో రెండు రోజుల మెగా జాబ్ మేళాను ఏర్పాటుచ చేసినట్టు చెప్పారు. అంతకు ముందు

ఈ జాబ్ మేళాను శనివారం ఉదయం జ్యోతి ప్రజ్వళనతో పాటు దివంగత నేత డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించి ఎంపి విజయసాయిరెడ్డి ప్రారంభించారు. జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ

దశబ్దాల పాటు కష్టపడి చదివి ఉద్యోగాల కోసం ఎదురుచూసే నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమని తెలపారు. ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగానే జాబ్ మేళాను రాష్ట్ర వ్యాప్తంగా తిరుపతి, విశాఖపట్నం, గుంటూరులలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే తొలుత శ్రీవారి పాదాల చెంత ప్రారంభించినట్లు పేర్కొన్నారు. నిరుద్యోగ యువత, అంతర్జాతీయ,

జాతీయ కంపెనీలను ఒక చోటకి చేర్చి పెద్ద ఎత్తున నిరుద్యోగులకు ఉద్యోగావకాశం కల్పిస్తున్న ముఖ్యమంత్రికి మనందరం ధన్యవాదాలు తెలుపుకోవాలన్నారు.

కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్న జాబ్ మేళాపై కొందరు అపోహలు సృష్టిస్తున్నారని, వాస్తవానికి దూరమైన అసత్య ప్రచారాలు అపోహలను నమ్మొద్దని ఆయన కోరారు. తిరుపతిలో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు 40 వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, వీరిలో 10 వేల మందికి ఉద్యోగావకాశం కల్పిస్తామన్నారు.

ఉద్యోగం రాని వారు నిరాశ చెందకుండా తిరిగి ప్రయత్నించాలన్నారు. అందరికి ఉద్యోగావకాశాలు కల్పించే వరకు జాబ్ మేళా ప్రక్రియ కొనసాగుతుందని, రిజిస్ట్రేషన్ల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక వెబ్ సైట్ లో పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.



*ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ని శ్రీకాకుళం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేస్తున్న శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, .ఆమెతో పాటు సోదరులు దేవిప్రసాద్,వంశీకృష్ణ, అలుదు గ్రామ సర్పంచ్ సాగిపల్లి దండసి, ఎంపీటీసీ రావాడ శ్రీను, అలుదు గ్రామ వైస్సార్సీపీ నాయకులు కళ్యాణం శ్రీను, పొన్నానా గోపి, యల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.*

## చార్లి చాప్లిన్ కు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యం లో ఘన నివాళి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆద్వర్యం లో ఎ.యు .హెచ్ ఆర్.డి.సెంటర్ లో చాప్లిన్ 133.వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు తొలుత చాప్లిన్. చిత్ర పటానికి వైజాగ్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు ఆచార్య ఎం ఎ డి. పాల్ కార్యదర్శి నరవ ప్రకాశరావు. తదితరులు పూలమాల వేసి నివాళులు అర్పించారు..

ఈ సందర్బంగా పాల్ మాట్లాడుతూ చాప్లిన్ కేవలం హాస్య నటు డే కాక గొప్ప మానవతా వాధి అన్నారు ఆయన చిత్రాలన్నీ ఆ ని ముత్యా.లే అని అన్నారు ప్రపంచ సినిమా.అభి వృద్ధికి ఆయన సేవలు మరువ రానివి అ న్నారు తొలి మూ.ఖి మరియు టా ఖి చిత్ర నిర్మాణం లో చాప్లిన్ పాత్ర మరువలేనిది అన్నారు.

కార్య దర్శి నరవప్రకాస రావు మాట్లాడుతూ.నేటి యువ త.ర మ్ చాప్లిన్ గొప్పతనం గురుంచి తెలి య జెయాలని గత 15 ఏళ్ల గా సామాజిక బాధ్యత తో చాప్లిన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ న్నా మ ని .చాప్లిన్ చిత్రాలు నేటి తరానికి మరియు చిత్ర పరిశ్రమ తో సంభందం ఉన్నవారికి ఒక **dic-tionary**.అని అన్నారు. చాప్లిన్ జయంతి ని సినీ పరిశ్రమ మరచి పోవడం దురదృష్టకరం అని అన్నారు.జయంతి వేడుకల్లో భాగంగా చాప్లిన్ నిర్మాతగా. నటించి.దర్శకత్వమ్ వహించిన ప లు షార్ట్ ఫిలిమ్స్ ను ప్రదర్శించా రూ. సమావేశం లో సహా కార్యదర్శులు.చిన్నా రావ్...పి వి .రమణ. ర ఘు రామ్...కొషాధికారి ఎం.సూర్యనారాయణ..బాబ్జి..ఆకాసవాని మాజీ అధికారి. సుధాకర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క-సారక్క సంబరాలు
### విశాఖలో నిర్వహించడం అభినందనీయం

- అమ్మవార్ల ఆశీస్సులతో రాష్ట్రమంతా సుభిక్షముగా ఉండాలి
- అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన వైకాపా మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి



సింహాచలం (విజయభాను న్యూస్) : సమస్త గిరిజనుల ఆరాధ్య దేవతలు,కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆపద్భాందవులుగా కేవలం తెలంగాణలోనే గాక దేశమంతటా వనదేవతలుగా పూజలందు కుంటున్న సమ్మక్క- సారక్క అమ్మవార్ల సంబర మహొత్సవాన్ని విశాఖలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి అన్నారు.శనివారం విశాఖ ప్రహ్లాదపురంలో తొలిసారిగా నిర్వహస్తున్నసమ్మక్క- సారక్క అమ్మవార్ల సంబర మహొత్స వంలో పేడాడ రమణికుమారి పాల్గొని అమ్మవార్ల ను దర్శించు కుని మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులతో రాష్ట్రమంతా సుభిక్షముగా ఉండాలని ప్రార్దించినట్లు తెలిపారు. గిరిజనులకు ఆరాధ్య దేవతలుగా పేరొందిన సమ్మక్క-సారక్క అమ్మవార్ల ను విశాఖ ప్రజలకు పరిచయం చేస్తూ సంబర మహొత్స వాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆమె అభినందించారు.

నిర్వాహకులు మీసాల రవీంద్ర, కే.యూ. మహాలక్ష్మి,పూడిపెద్ది శర్మ, కుప్పిలి రామకృష్ణ, కే.వీ.కే.శ్రీనివాస్, సిహెచ్ రమణబాబా తదితరులు నిర్వహిస్తున్నసంబర మహొత్స వాల్లో ప్రజలందరూ పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని ఆమె కోరారు.



# నేడు డిప్యూటీ సీఎం, మంత్రి హోదాలో జిల్లాకు రానున్న బూడి ముత్యాల నాయుడు

- తాళ్లపాలెం వద్ద స్వాగతం పలికేందుకు వైసీపీ శ్రేణులు, అభిమానులు భారీ ఏర్పాట్లు

- ప్రతి ఒక్కరూ సమన్వయంతో మెలగాలి

- వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు బూరె బాబురావు



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీక రించి మొట్టమొదటిసారిగా సొంత జిల్లాలో అడుగుపెడుతున్న బూడి ముత్యాల నాయుడుకు ఘన స్వాగతం పలికేందుకు మాడుగుల నియోజకవర్గంలోని వైఎస్ఆర్ సీపీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో అనకాపల్లి జిల్లాలోకి రానున్నారు. ఈ సందర్భంగా తాళ్లపాలెం నుంచి అనకాపల్లి మీదుగా వయా తారువ గ్రామానికి చేరుకుంటారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు బూరె బాబురావు తెలిపారు. ఈ మేరకు దేవరాపల్లిలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఏర్పాట్లు పై చర్చించారు. మాడుగుల, చీడికాడ, దేవరాపల్లి, కె.కోటపాడు మండలంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు, మహిళా విభాగం, వివిధ కార్పొరేషన్ ల డైరెక్టర్లు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీ లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, కోపరేటివ్ అధ్యక్షులు, స్కూలు కమిటీ అధ్యక్షులు, పాల సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, ప్రజలు అందరూ పెద్ద ఎత్తున తాళ్లపాలెం గ్రామం నుంచి తారువ గ్రామం వరకు సాదర స్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, జడ్పిటిసి కర్రి సత్యం, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ సింహాచలం నాయుడు, గ్రామ సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలి బాబు, లలిత నాయుడు,సిమ్మ అప్పన్న, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, కె. వి.రమణ, గండిపడాల అప్పలరాజు తది తరులు పాల్గొన్నారు.

# ఎక్కువ మంది ప్రజలకు ప్రయోజనం కలిగేలా విశాఖ మెట్రోరైలు ప్రాజెక్టు

## ఏపీ మెట్రో రైలు కార్పోరేషన్ ఎమ్.డి.




సాగర్‌నగర్ : (విజయభాను న్యూస్) : పెరుగుతున్న విశాఖ జనాభాను, భవిష్యత్తు లో రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని విశాఖ మెట్రోరైలు ప్రాజెక్టు డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు( డిపిఆర్)ను సవరించిన అంచనాలతో సిద్ధం చేసినట్లు ఆంధ్రప్రదేశ్ మెట్రోరైలు కార్పోరేషన్ మేనేజింగ్ డైరక్టర్ యు.జె.ఎమ్.రావు తెలిపారు. భారత ప్రజాసంబంధాల విభాగం (పి.ఆర్.ఎస్.ఐ) శనివారం తేది.16.04.2022న ఏర్పాటు చేసిన 'విశాఖ మెట్రో రైలు - ఆకర్షణీయ ప్రజా రవాణా' అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో 20 లక్షల జనాభా దాటిన నగరాలలో మెట్రో రైలు ఉండాలనేది కేంద్ర ప్రభుత్వ మెట్రోరైలు పాలసీ గా ఉందన్నారు. విశాఖ నగరం పరిసర ప్రాంతాల జనాభా 40 లక్షలకు చేరుతున్నందున మెట్రో రైలు అవసరాన్ని గుర్తించి లైట్ మెట్రో రైలుకు సంబంధించి ప్రతిపాదనలను పెరుగుతున్న అవసరాలకు తగినట్లుగా రూపొందించామన్నారు. 76.9 కిలోమీటర్ల పొడవుతో మెట్రొ రైలు 3 కారిడార్లతో ఉంటుందని ముఖ్యంగా స్టీల్ ప్లాంట్ నుంచి భోగాపురం వరకు, తాటిచెట్ల పాలెం నుంచి ఆర్కె బీచ్ వరకు, గురుద్వారా నుంచి పాత పోస్టాఫీస్ వరకు మెత్తం 54 స్టాపులతో రూ. 14 వేల 309 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో డిపిఆర్ సవరిచామని ఐతే ప్రభుత్వ పరిశీలన అనంతరం వీలును బట్టి మరికొన్ని మార్పులు జరిగే అవకాశం ఉందన్నారు. త్వరితగతిన గమ్య స్థానానికి చేర్చడం, కాలుష్య రహితంగా నగరాన్ని సంరక్షించడం, రహదారి ప్రమాదాలు తగ్గిచడం విశాఖ మెట్రో రైలు కార్యరూపం దాల్చితే కలిగే ప్రయ్జెజనాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మెట్రో రైలు ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని తెలిపారు. మెట్రో రైలు ప్రాభించిన నగరాలలో తరువాత ప్రజల ఆర్థిక పరిస్థితులు సహితం మెరుగు పడ్డాయని తెలిపారు. విశాఖ నగరానికి పర్యాటకంగా ప్రాధాన్యత ఉన్నదృష్ట్యా లైట్ మెట్రో రైలు తో పాటు భవిష్యత్తులో తీరం వెంట ట్రామ్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని. మెట్రో రైలు ప్రాజెక్టులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయెగించ నున్నట్లు ఆయన వెల్లడించారు. పి.ఆర్.ఎస్.ఐ. విశాఖ శాఖ ఛైర్మన్ డాక్టర్ పి.ఎల్.కె.మూర్తి మాట్లాడుతూ విశాఖ మెట్రో రైలు ప్రతిపాదనలు ఆమ్జెదం పొంది త్వరలోనే విశాఖ ప్రజలకు దాని ప్రయెజ నాలుఅందుబాటులోకి రావాలన్న అకాంక్షను వ్యక్తం చేశారు. విశాఖ ప్రజలకు మెట్రో రైలు పట్ల అవగాహన కలిగించడానికే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో వైజాగ్ స్టీల్ ప్లాంచ్ కార్పోరేట్ కమ్యూనికేషన్ విభాగం డైరక్టర్ మరియు పి.ఆర్.ఎస్.ఐ. వైస్ ఛైర్మన్ ఆర్.పి.శర్మ మాట్లాడుతూ విశాఖ మెట్రోరైలు నిర్మాణంలో పాలుపంచుకోవడానికి విశాఖ స్టీల్ ప్లాంట్ ఆసక్తిగా ఎదురు చూస్తోందన్నారు. కార్యదర్శి ఎమ్.కె.వి.ఎల్. నరసింహం, పి ఆర్.ఎస్.ఐ. దక్షిణ భారత విభాగం ఉపాధ్యక్షుడు యు.ఎస్.శర్మ, కోశాధికారి ఎన్.వి.నరసింహం తదితరులు పాల్గొన్నారు.సందర్భంగా యు.జె.ఎమ్.రావునుపి.ఆర్.ఎస్.ఐ. కార్యవర్గం ఘనంగా సన్మానించింది.

# విశాఖలో లక్ష మందికి ఇళ్లు.. జోగి రమేశ్ తొలి సంతకం



అమరావతి: పేదలందరికీ సొంతిళ్లు నిర్మించడమే తమ లక్ష్యమని గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేశ్ అన్నారు. సచివాలయంలో ఇవాళ ఆయన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

విశాఖలో లక్షమంది పేదలకు ఇళ్లు కట్టించే కార్యక్రమంపై తొలి సంతకం చేసినట్లు మంత్రి వివరించారు. గతంలో ఇళ్ల నిర్మాణం కోసం 90 బస్తాల సిమెంట్ మాత్రమే ఇచ్చే వారని.. ఇక నుంచి 140 సిమెంట్ బస్తాలు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు.

# మంత్రి కారుమూరికి స్వరూపానందేంద్ర ఆశీస్సులు



పెందుర్తి (విజయభాను న్యూస్) : పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు శనివారం రాత్రి విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. రాజ శ్యామల అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పీఠ ప్రాంగణంలోని దేవతామూర్తుల ఆలయాలను సందర్శించారు. అనంతరం విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామికి కారుమూరి నాగేశ్వర రావు మంచి శిష్యులు. పౌర సరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత స్వామివారి ఆశీస్సులు అందుకోవడానికి ఆయన ప్రత్యేకంగా విశాఖ వచ్చారు.

# తల్లిదండ్రుల కడుపు కోతపై సమాధానమేంటి?



అమరావతి: అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో మంత్రి ఆర్భాటం కోసం పసిబిడ్డ మృతి చెందిందని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. సంబరాల కోసం ట్రాఫిక్ నిలిపివేసి పసిపాప మృతికి కారణమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారి ఆస్పత్రికి వెళ్లడం కంటే మంత్రుల ర్యాలీలే ముఖ్యమా అని ప్రశ్నించారు. అర్థంలేని ఆంక్షలతో చిన్నారి మృతికి కారణమైన పోలీసులు ఇప్పుడేం చెబుతారు అని నిలదీశారు. "సంబరాలు జరుపుకొన్న మంత్రి.. ఆ తల్లిదండ్రుల కడుపు కోతపై సమాధానమేంటి?" అని చంద్రబాబు ప్రశ్నించారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో నిన్న రాత్రి ప్రాణాపాయ స్థితిలో ఉన్న పాపను తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకెళ్తుండగా.. మంత్రి ఉషశ్రీచరణ్ ర్యాలీ ఉందని పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో తమ కూతురికి వైద్యం సకాలంలో అందక ప్రాణాలు కోల్పోయిందని తల్లిదండ్రులు ఆరోపించిన విషయం తెలిసిందే.

# 48వ వార్డులో పారిశుధ్య పనులపై వీధి బాట పట్టిన గంకల కవిత అప్పారావు

- ఎండను సైతం లెక్క చేయకుండా పూడకుపోయిన చెత్త తొలగింపు పనులలో గంకల

- కాలువల మరమ్మతులతో పారిశుధ్య సమస్యలకు పరిష్కారం



కంచరపాలెం (విజయభాను న్యూస్) : కాలువలు మరమ్మతులు పనులు, నూతన కాలువలు నిర్మాణంతో పారిశుధ్యం పట్ల ఏర్పడే సమస్యలు పరిష్కారం చూపవచ్చని 48వ వార్డ్ కార్పొరేటర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు అన్నారు. 48వ వార్డ్ ఇందిరానగర్-1 ప్రాంతంలో గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం పర్యటనలో భాగంగా తలెత్తి నటువంటి పారిశుద్ధ్యం సమస్యపై గంకల కవిత అప్పారావు శనివారం నాడు పారిశు ద్ధ్య పనులు చేపట్టారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు నేరుగా మండుటెండను సైతం లెక్కచేయకుండా పారిశుద్ధ్య పనులను చేప్పట్టారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ కొండవాలు ప్రాంతం కావడంతో,కాలువలు,రోడ్లు మరమ్మ తులకు గురి కావడంతో పారిశుధ్యం పనులు పట్ల ఇబ్బంది ఏర్పడుతుందని,పారిశుధ్య లోపంతో పందులు,దోమలు విజృంభిస్తున్నాయి.పారిశుధ్య సిబ్బంది తక్కువ ఉన్నారు. కొన్ని చోట్ల నలుగురు,కొన్ని చోట్ల పది మందికన్నా ఎక్కువ లేరు.జిల్లా మొత్తంగా ఇదే పరిస్థితి నెలకొందని అన్నారు.ప్రత్యేకంగా ట్రాక్టర్లను ఏర్పాటు చేసి చెత్తాచెదారాన్ని క్లియర్ చేసే కార్యక్రమాం కూడా వార్డులో జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా రోడ్డు కు ఇరువైపులా కాలువలు వద్ద పేరుకుపోయిన చెత్తను,ప్లాస్టిక్ వ్యర్థలను శుభ్రపరిచి బ్లీచింగ్ జల్లి, పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ సిబ్బంది సహాయంతో ఏరివేసి సోడియం హైపో క్లోరైడ్ ద్రావణని పిచికారీ చేయించారు.రోడ్డు చుట్టుపక్కల ఉన్న వ్యర్థ చెత్తను తొలగించి,మురుగు కాల్వలు శుభ్రం చేశారు.గ్రామాలలో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదని తెలిపారు.మండుటుఎండను సైతం లెక్క చేయకుండా పూడకుపోయిన చెత్త తొలగింపు పనులలో పాల్గొన్న గంకల పట్ల ప్రజలు హార్షం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com